
POLITICAL NEWS 9 (PN9TV)
NAMA BORADCASTING PVT. LTD.
APTEL/ RNI /2025/65981
# పొలిటికల్ పవర్
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com
BHARAT TELUGU TV
సంపుటి : 4 సంచిక : 217 | మంగళవారం, 10-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

## అమరావతికి క్వాంటమ్ వ్యాలీ కీలకం

**- సిలికాన్ వ్యాలీ తరహా గుర్తింపు.. 30న బెజవాడలో వర్క్‌షాపు: బాబు**

**- అధికారులకు చంద్రబాబు ఆదేశాలు**



**అమరావతి, జూన్ 9, పొలిటికల్ పవర్ న్యూస్:** అమరావతి క్వాంటమ్ వ్యాలీకి అమెరికాలోని సిలికాన్ వ్యాలీ అంత పేరు తీసుకురావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌పై ఐటీ నిపుణులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 30న విజయవాడలో క్వాంటమ్ మిషన్‌పై వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. ముఖ్యమంత్రి అధ్యక్షన క్వాంటమ్ మిషన్ పనిచేస్తుందని చంద్రబాబుకు అధికారులు తెలిపారు. వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణను గురించి వివరించారు. క్వాంటమ్ ఇన్నొవేషన్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలపడం, జాతీయ క్వాంటమ్ మిషన్‌లో భాగస్వామ్యం కావడం, నాలెడ్జ్ ఎకానమీని బలోపేతం చేయడం క్వాంటమ్ కంప్యూటింగ్ ముఖ్యోద్దేశమని అధికారులు వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్, మెట్రాలజీ, క్వాంటమ్ మెటీరియల్స్, డివైజ్‌లపై ప్రధానంగా దృష్టి పెడతున్నామని సీఎంకు అధికారులు వివరించారు. ఏపీ క్వాంటమ్ మిషన్ రెండు దశల్లో పనిచేస్తుందన్నారు. 2025-26 తొలి దశగానూ.. 2027-30 మలిదశగానూ చేపడతామన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌కు ఐబీఎం సారథ్యం వహిస్తుందని తెలిపారు.

## 11 ఏళ్ల మోదీ పాలన
# స్వర్ణయుగం: అమిత్‌షా

**న్యూఢిల్లీ, పొలిటికల్ పవర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశం లేని పాలన కొనసాగేదని అన్నారు. 'గరిష్ట పాలన-కనిష్ఠ ప్రభుత్వం' అనే సిద్ధాంతంతో గత 11 ఏళ్లుగా అభివృద్ధి వేగాన్ని పునర్నిర్వచించామని చెప్పుకొచ్చారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు.



ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## నాలుగేళ్ల తర్వాత జవాబు చెప్పాలి

**- చేసిన తప్పులకు బాధ్యత వహించాలి**

**- వైసీపీ అధ్యక్షుడు జగన్**



**అమరావతి, జూన్ 9, పొలిటికల్ పవర్ న్యూస్:** సీఎంగా చంద్రబాబు నాలుగేళ్ల తర్వాత తన అరాచక పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని వైసీపీ అధ్యక్షుడు జగన్ హెచ్చరించారు. రాష్ట్రం అరాచకానికి కేరాఫ్‌గా మారిపోయిందని 'ఎక్స్'లో ఆరోపించారు. చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేసి.. కక్షసాధింపు, విషసంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని ఆరోపించారు. డిబేట్ జరిగేటప్పుడు వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్షకట్టడం ఇదే తొలిసారి కాదని.. 2014-19 మధ్య ఒక చానల్ నుంచి కొమ్మినేనిని ఉద్యోగం నుంచి తొలగింపజేశారని ఆరోపించారు. ఆయన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# శాఖలపై కసరత్తు

**- కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ**

**- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చ**

**న్యూఢిల్లీ, జూన్ 9, పొలిటికల్ పవర్ న్యూస్:** తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు.. మంత్రి



వర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత? వారిని శాంతింపజేయడం ఎలా? అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పని తీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## హైదరాబాద్ నగరానికి చెందిన
# యు ఫీడ్ థెం (ఎన్జీవో )సంస్థ ఆధ్వర్యంలో భారీ వైద్య శిబిరం







**పొలిటికల్ పవర్ & భారత్ టీవీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని:** 09 సోమవారం 2025న భద్రాచలం నుండి సుమారు 60కిలోమీటర్ల లో గల పాలగూడెం (చత్తీష్ గడ్ రాష్ట్రముకు 3కిలోమీటర్ల దగ్గరలో) దట్టమైన అడవి ప్రాంతంలో ఎటు చూసినా 560 కిలోమీటర్ల దూరంలో ఎటువంటి వైద్య సౌకర్యాలు గాని ప్రభుత్వ పిహెచ్సిలు ఆరోగ్య కేంద్రాలు గాని లేని ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది
**You Feed Them** (ఎన్జీవో )హైదరాబాద్ సహో,, శామ్యూల్ బృందం ఆధ్వర్యంలో సుమారు 600 మంది గిరిజనులకు ఉచితవైద్య శిబిరంలో రక్త పరీక్షలు చేసి వారికి మందులు కూడా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జనరల్ మెడిసిన్, కంటివైద్య నిపుణులు, సహో,, యం జోనా జాన్ స్టోన్, అరుణ జాన్ క్రిమిసన్ .రోజులీనా శ్వేత . స్థానిక పాస్టర్ సాల్మన్ రాజ్, పొలిటికల్ పవర్ & భారత్ టీవీ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని, ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అండ్ ఎడిటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నామా వినోద్ కుమార్, భద్రాచలం పట్టణముకు చెందిన సీనియర్ జర్నలిస్టు యన్.జోసెఫ్. కే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.






## దేశంలో 6 వేలు దాటిన కొవిడ్ కేసులు



**న్యూఢిల్లీ , జూన్ 8, పొలిటికల్ పవర్ న్యూస్:** దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య 6వేల మార్కును దాటి 6,133కు చేరుకుంది. గత 48 గంటల్లోనే ఏకంగా 769 కొత్త కేసులు నమోదయ్యాయి. అలాగే గత 24 గంటల్లో 6 మరణాలు సంభవించాయి. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి మరణాల సంఖ్య 65కు చేరుకుంది. ఇక దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉంది. కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సంసిద్ధతను పరి?శీలించడానికి గాను మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది






**పొలిటికల్ పవర్ & ఎన్ వి ఆర్ టీవీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో యర్ర నాగరాజు రెడ్డి :** ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా **ncbn** చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్ట్‌లు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా? ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేనివా టి ని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014–19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు. కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబు.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి.

# సంకెళ్లు వేసి.. నేలకు అదిమి..

**- భారతీయ విద్యార్థి పట్ల అమెరికా అధికారుల అమానుషం**
**- అక్రమంగా వచ్చాడని వెనక్కి పంపిన వైనం.. న్యూజెర్సీలో ఘటన**



**వాషింగ్టన్, జూన్ 9:** అక్రమ వలసదారులను వెనక్కి పంపటంలో భాగంగా.. ఓ భారతీయ విద్యార్థిని అమెరికా అధికారులు చేతులు వెనక్కి కట్టి, సంకెళ్లు వేసి, నేలకు అదిమి పెట్టిన అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని న్యూజెర్సీలో నేవార్క్ విమానాశ్రయంలో జరిగిన ఈ దారుణంపై భారతీయ అమెరికన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'హెల్త్‌బాట్స్ ఏఐ' అనే సంస్థ ప్రెసిడెంట్‌గా ఉన్న ఎన్నారై కునాల్ జైన్.. ఈ ఘటన తాలూకు వీడియోను ఎక్స్‌లో షేర్ చేశారు. 'విమానాశ్రయంలో ఓ భారతీయ యువ విద్యార్థికి నేరస్థునిలా బేడీలు తగిలించి తిప్పి పంపటం చూశాను. కలలు సాకారం చేసుకోవటానికి ఆ యువకుడు ఈ దేశానికి వచ్చాడు. అంతేగానీ, ఎవరికీ హాని చేయటానికి కాదు. ఆ అబ్బాయి ఏడుస్తుంటే కూడా నేను ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో ఉండిపోయాను. నా గుండె పగిలిపోయినట్లు అనిపించింది. నిజంగా ఇది మానవ విషాదం' అని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు యువకుడు హరియాణా భాష హరియాణ్వీ మాట్లాడుతున్నట్లు అనిపించిందని తెలిపారు. ఈ తరహా ఘటనలు ఇటీవలి కాలంలో తరచూ జరుగుతున్నాయన్నారు. 'వీసా లభించిన మార్నాడే ఉదయం అమెరికాలో అడుగుపెడుతున్న ఈ పిల్లలు.. తమ రాకకు కారణాలేమిటో సహేతుకంగా అధికారులకు చెప్పలేకపోతున్నారు. దాంతో వారిని నేరస్థుల్లా చూస్తూ, అదే రోజు సాయంత్రం విమానంలో తిప్పిపంపుతున్నారు' అని తెలిపారు. జైన్ షేర్ చేసిన ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. 'నేనేమీ పిచ్చివాడిని కాదు.. నన్ను అధికారులు పిచ్చివాడిలా మార్చాలని చూస్తున్నారు' అంటూ ఆ యువకుడు అరవటం ఓ వీడియోలో ఉంది. కాగా, పలువురు భారతీయ అమెరికన్లు ఈ ఘటనపై ఆగ్రహం, వ్యక్తం చేస్తున్నారు.

**లాస్ ఏంజెలెస్‌కు విముక్తి కల్పిస్తాం!**

అక్రమ వలసదారుల నుంచి లాస్ ఏంజెలెసకు విముక్తి కలిగిస్తామని, వలసదారుల ఉద్యమాలను అణిచివేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీనికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సెక్రటరీ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ క్రిస్టీ నియోమ్‌ను ఆయన ఆదేశించారు. వలసదారుల బారి నుంచి నగరానికి స్వేచ్ఛకల్పించాలని పేర్కొన్నారు. "అమెరికాలో ఒకప్పుడు గొప్ప నగరంగా ఉన్న లాస్ ఏంజెలెస్.. అక్రమ వలసదారుల దండయాత్ర, నేరస్థుల ఆక్రమణలతో నిండిపోయింది. ఇప్పుడు హింసాత్మక తిరుగుబాటు దారులు ఫెడరల్ ఏజెంట్లపై(పోలీసులు) దాడులు చేస్తున్నారు. అంతేకాదు.. మనం చేపట్టిన బహిష్కరణ కార్యకలాపాలను నిలువరించే ప్రయత్నం చేస్తున్నారు" అని ట్రంప్ స్పష్టం చేశారు.

**12 దేశాల పౌరులపై అమెరికా నిషేధం**

విదేశాంగ విధానాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరింత కఠినతరం చేసింది. అమెరికాలో ప్రయాణించకుండా 12 దేశాల పౌరులపై నిషేధం విధించింది. మరో ఏడు దేశాల పౌరుల ప్రవేశాలపై కఠిన ఆంక్షల వేటు వేసింది. ఈ ఆదేశాలు మంగళవారం (భారత్ కాలమానం) నుంచి అమలులోకి వస్తాయి. దీని ప్రభావం ఆఫ్రికా, పశ్చిమాసియాలోని దేశాలపైనే అధికంగా పడనుంది. నిషేధం వేటు పడిన దేశాల్లో అఫ్ఘానిస్థాన్, ఇరాన్, మయన్మార్, చాద్, కాంగో, గినియా, ఎరిట్రియా, హైతీ, లిబియా, సోమాలియా, సూడాన్, యెమెన్ ఉన్నాయి. ఇక.. ప్రయాణ ఆంక్షలకు గురైన దేశాల్లో బురుండీ, క్యూబా, లావోస్, సియర్రా లియోన్, టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనెజులా ఉన్నాయి. అమెరికా బయట ఉంటూ, ధ్రువీకరించిన వీసాలు లేనిపక్షంతో ఈ ఏడు దేశాల పౌరులను అమెరికాలో ప్రయాణించడానికి అనుమతించరు.

# హనీమూన్ హత్య కేసు..

## పోస్టుమార్టం నివేదకలో సంచలన విషయాలు



**షిల్లాంగ్, పొలిటికల్ పవర్ న్యూస్:** హనీమూన్ కోసం వెళ్లి హత్యకు గురైన రాజా రఘువంశీ కేసులో ఆసక్తికర విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇండోర్ నివాసి అయిన రఘువంశీ తన భార్య సోనమ్‌తో కలిసి హనీమూన్‌కు వచ్చి అనుమానాస్పద స్థితిలో హత్యకు గురయ్యాడు. సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో అతని శవాన్ని పోలీసులు గుర్తించారు. తాజాగా అతని మృతదాహానికి పోస్టుమార్టం పూర్తయింది. ఇందులో ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. అతని తలపై రెండు బలమైన గాయాలు తగిలినట్టు గుర్తించారు. ఒకటి తల ముందు నుంచి, రెండవది వెనుక నుంచి తగిలినట్టు నిర్ధారించారు. గాయాలు లోతుగా తగలడంతో తీవ్రమైన రక్తస్రావం జరిగి మరణించినట్టు పోస్టుమార్టం నివేదక వెల్లడించింది. రఘువంశీ, సోనమ్ దంపతులు మే 20న మేఘాలయకు హనీమూన్ ట్రిప్‌కు వచ్చి ఆ తర్వాత కనిపించకుండా పోయారు. అయితే , మే 22న వీరు ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకుని మౌలికాయత్ అనే గ్రామానికి వచ్చినట్టు అధికారులు గుర్తించారు. ఆ మరుసటి రోజు నుంచి వీరు కనిపించకుండా పోయారు. సుమారు 10 రోజుల తర్వాత రాజా మృతదేహం లోతైన ఒక లోయలో కనిపించింది. సోనమ్ సుపారీ ఇచ్చిన వ్యక్తులు రాజాను చంపినట్టుగా పోలీసులు అనుమానిస్తున్న తరుణంలో సోనమ్ సోమవారంనాడు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాపూర్‌లో పోలీసులకు లొంగిపోయింది. రాజా మృతదేహం కనిపించిన వారం రోజుల తర్వాత ఆమె లొంగిపోవడంతో కేసు కీలక మలుపు తిరిగింది. కాగా, కిరాయి వ్యక్తులతో తన భర్తను సోనమ్ చంపించిందని, ఆ కిరాయి మనుషుల్లో ఒకరైన రాజ్ కుష్వహ్‌తో సోనమ్‌కు అఫైర్ ఉందని మేఘాలయ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. కుష్వాహ్‌తో సహా నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. తక్కిన ముగ్గురిని ఆకాష్ రాజ్‌పుత్, వికాస్ అలియాస్ విక్కీ, ఆనంద్‌గా గుర్తించారు. భర్త హత్యలో సోనమ్ ప్రమేయం ఉన్నట్టు మేఘాలయ డీజీపీ ఇడాశిష నాన్‌గ్రాంగ్ ధ్రువీకరించారు. కిరాయి వ్యక్తులతో తన భర్తను హత్య చేసేందుకు ప్లాన్ చేసిందని, నలుగురు నిందితులను మధ్యప్రదేశ్‌లో అరెస్టు చేశామని చెప్పారు.



**నా కూతురిని ఇరికించారు**

కాగా, కాంట్రాక్టు వ్యక్తులతో భర్తను తన కుమార్తే హత్య చేయించిందనే ఆరోపణలను సోనమ్ తండ్రి తోసిపుచ్చారు. మేఘాలయ పోలీసులు ఆమెపై తప్పుడు కేసు బనాయించారని చెప్పారు. కేసును సీబీఐతో దర్యాప్తు జరిపించాలని, ఇందుకోసం తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలుస్తానని అన్నారు. సోనమ్ తనను కిడ్నాప్ చేశారని, దోచుకునేందుకు ప్రయత్నించారని ఫోనులో తెలియజేసినట్టు ఆయన చెప్పారు. ఘజియాబాద్‌కు ఎలా వచ్చానో కూడా తనకు తెలియదని సోనమ్ చెప్పినట్టు వెల్లడించారు.

## ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు హైదరాబాద్ డిఎంఈనీ కలవటానికి కార్యాలయానికి బయలుదేరారు.




**పొలిటికల్ పవర్ భారత్ టీవీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్ బ్యూరో డాక్టర్ ఎంఎస్ చిన్ని :** ఖమ్మం నుండి 60 మంది సిట్టింగ్ గల రెండు బస్సులు రెండు తుఫాన్లు రెండు కార్లు లలో సుమారు మంది 200 మంది పైచిలుక డి ఎం ఈ కార్యాలయానికి ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నటువంటి కాంటాక్ట్ కార్మికులు తరలి వెళ్తున్నారు. టి యు సి ఐ జిల్లా నాయకులు రామయ్య , శ్రీను , అంబేద్కర్ , జగదీష్ , అశోక్ ,, హరీష్ , శేఖర్ రెడ్డి , ఇస్సాక్ పాషా , ఉపేందర్ , అనిల్ , శ్రీకాంత్ , భవాని , సరళ , వసంత , రమాదేవి , అనూష , లలిత ఖమ్మం జిల్లా సీఐటీయూ జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి , కట్ట గురు ఉపేందర్ , వెంకటరమణ , విజయమ్మ , రావులమ్మ , మమత , సుభద్ర , రమాదేవి , విజయమ్మ , కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో తొమ్మిదేళ్ల బాలికపై హత్యాచారం

**- తమ ఇంటికి సమీపంలోని బంధువుల దగ్గరకెళ్లి ఒంటరిగా తిరిగొస్తున్న చిన్నారిపై అఘాయిత్యం**
**- అదే ప్రాంతంలోని ఓ ఇంట్లో సూట్‌కేసులో లభ్యమైన మృతదేహం**



**న్యూఢిల్లీ, జూన్ 8:** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఘోరం జరిగింది. లైంగిక దాడికి గురై ప్రాణాలు కోల్పోయినతొమ్మిదేళ్ల బాలిక.. తన ఇంటికి సమీపంలోని మరో ఇంట్లోని సూట్‌కేస్‌లో శవమై కనిపించింది. న్యూఢిల్లీలోని దయాల్‌పూర్ ప్రాంతంలో శనివారం రాత్రి వెలుగు చూసిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. దయాల్‌పూర్ ప్రాంతానికి చెందిన ఓ బాలిక తమ ఇంటికి సమీపంలో నివసించే బంధువులకు ఐసు ముక్కలు ఇచ్చేందుకు శనివారం సాయంత్రం ఏడు గంటలప్పుడు వెళ్లింది. అలా వెళ్లిన బాలిక ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు బాలిక కోసం గాలించడం మొదలుపెట్టారు. సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి బాలిక వెళ్లిందని తెలియడంతో దాని తాళం పగలుగొట్టి లోపలికి వెళ్లారు. ఆ ఇంట్లోని ఓ గదిలో రక్తం మరకలతో ఉన్న ఓ సూట్‌కేసు కనిపించడంతో దానిని తెరిచి చూడగా.. బాలిక కనిపించింది. రక్త గాయాలతో సూట్‌కేసులో అపస్మారక స్థితిలో బాలికను తండ్రి హుటాహుటిన సమీపంలోని ఓ ఆస్పత్రికి తరలించగా.. బాలిక అప్పటికే మరణించిందని వైద్యులు చెప్పారు. దీనిపై బాలిక తండ్రి ఇచ్చిన సమాచారంతో ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇక, బాలిక మృతదేహం దొరికిన ఇంట్లోని వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉండగా... వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## రైలు నుంచి పడి ఐదుగురు మృతి




**ముంబై, పొలిటికల్ పవర్ న్యూస్:** నగరంలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. లోకల్ ట్రైన్ నుంచి కింద పడి ఐదుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం ఉదయం ఓ లోకల్ ట్రైన్ ముంబై 'ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్' నుంచి థానేలోని కసరా ఏరియాకు బయలు దేరింది. ప్రయాణికులతో ఆ రైలు కిక్కిరిసిపోయింది. బస్సు డోరు దగ్గర వేలాడినట్లు.. కొంతమంది ప్రయాణికులు రైలు డోరు దగ్గర వేలాడుతూ ప్రయాణం చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రయాణికుల అధిక రద్దీ కారణంగా తోపులాట జరిగింది. డోరు దగ్గర ఉన్న 10 నుంచి 12 మంది ప్రయాణికులు కింద పడిపోయారు. వారిలో ఐదుగురు అక్కడికక్కడే చనిపోయారు. మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే, ప్రమాదం జరగడానికి గల అసలు కారణం ఏంటో తెలియరాలేదు. తోపులాట కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# బాదం శ్రీను 22వ వర్ధంతి

**- నక్సల్స్ చేతుల్లో బిజెపి ఎంపిటిసి హత్యకు నిండిన 22 ఏళు- కల్వకోల్ లో బిజెపి నాయకుడు హత్య జరిగి నేటికి 22 ఏళ్ళు**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో 2003 సంవత్సరం జూన్ 10న పట్టా పగలు మావోయిస్టుల చేతుల్లో దారుణ హత్యకు గురైన బిజెపి పార్టీ ఎంపీటీసీ సభ్యుడు బాదం శ్రీనివాసులు శెట్టి మరణం నేటికి 22 ఏళ్లు పూర్తి చేసుకుంది. అప్పట్లో ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బీహార్ వాజ్పేయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నారు. ఆ సందర్భంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలోని కొల్లాపూర్ నియోజక వర్గంలో అనేకమంది నాయకులను బిజెపి. టిడిపి పార్టీలకు చెందిన నాయకులను పట్టపగలు నక్సలైట్లు కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్నారు. కల్వకోల్ గ్రామంలో బాదం శ్రీనివాసులు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆ తర్వాత భారతీయ జనతా పార్టీలో అనేక పదవులు ఉంది రాష్ట్రంలో బిజెపి పార్టీలోనే ఒక కీలకమైన వ్యక్తిగా ఆయన పేరుపొందారు. అంచలంచలుగా ఎదుగుతూ కల్వకోల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీని ఎక్కడలేని విధంగా ఆయన బలోపేతం చేస్తూ విద్యా కమిటీ చైర్మన్ గా. సింగల్ విండో ఉపాధ్యక్షులుగా పనిచేయడమే కాక గ్రామంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా గ్రామ పంచాయతీ వార్డు నెంబర్ నుంచి మొదలుకుంటే సర్పంచ్ వరకు ఆయన తన బిజెపి నాయకులను గెలిపించుకొని ఖాతాలో వేసుకున్నారు. అలాంటి గొప్ప బిజెపి నాయకుడు కొల్లాపూర్ నియోజక వర్గంలో నక్సల్స్ చేతుల్లో చనిపోవడం పట్ల ఆ గ్రామ ప్రజలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. కల్వకోల్ గ్రామంలో అనుకోలేని దురదృష్టకరమైన సంఘటన జరిగింది. ఒక దళితుని మండుతున్న అగ్నిగోళం గడ్డివాము లో కొంతమంది కార్యకర్తలు తగలబెట్టడంతో అప్పటినుంచి మావోయిస్టులు బిజెపి పార్టీ నాయకుడుగా ఆ గ్రామ పెద్ద లీడర్ గా ఎదిగిన బాదం శ్రీనివాసులను టార్గెట్ చేసుకున్నారు. ఏది ఏమైనా దళితుని మరణానికి బిజెపి ఎంపిటిసి సభ్యుడు కారణమని భావించిన మావోయిస్టులు కల్వకోల్ నుంచి కొండ్రావుపల్లి గ్రామానికి వెళుతున్న మార్గమధ్యంలో పథకం ప్రకారం కొంతమంది తన పార్టీకి చెందిన బిజెపి కార్యకర్తలను మావోయిస్టులు బెదిరించి పక్కా ప్రణాళికతో బాదం శ్రీనివాసులను ఊరు బయటకు రప్పించారు. ముందుగానే రచించిన ప్రణాళిక ప్రకారం చెట్ల పొదల్లో దాచుకున్న మావోయిస్టులు ఒక్కసారిగా ఆయనపై తుపాకులు పెట్టి నడిరోడ్డుపై కాల్చి చంపారు. గ్రామంలో బిజెపి పార్టీ ని బలోపేతం చేయడమే కాక నియోజకవర్గంలో తన ప్రభావం రోజురోజుకు పెరిగిపోతుందని నక్సలైట్లు బిజెపి పార్టీ నీ ఎదగకుండా అణచివేసే క్రమంలోనే ఈ హత్య జరిగింది. గ్రామంలో బిజెపి పార్టీ నుంచి ఒక దళిత నాయకుడు స్వర్గీయ చెన్నయ్య ను గ్రామ సర్పంచ్ గా గెలిపించుకున్నారు. మిగతా గ్రామ పంచాయతీ వార్డు నెంబర్లను కూడా ఆయన కైవసం చేసుకున్నారు. ఒకనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడలేని భారతీయ జనతా పార్టీ కల్వకోల్ గ్రామంలో చరిత్రను తిరగరాస్తు బిజెపి అంటేనే కల్వకోల్ అనే విధంగా పేరు పొందింది ఇప్పటికి కూడా కల్వకోల్ గ్రామంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అత్యధికంగా ఆ గ్రామ ప్రజలు మెజార్టీ చూపించారు. అధికార కాంగ్రెస్ పార్టీ కి చుక్కలు చూపించారు. గ్రామంలో యువకులు ఇప్పటికి కూడా బిజెపి పార్టీ అంటే ప్రాణం




పోయిన వదిలి పరిస్థితులు లేరు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బాదం శ్రీనివాసులు ఆశయాలను ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని ఆయన 22వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కల్వకోలు గ్రామంలో బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుంది. ఆయన మరణం వీరమరణంగా అభివర్ణిస్తూ ముందుకు సాగుతున్నారు. కల్వకోల్ గ్రామంలో ప్రజల సమస్యలపై ఆయన స్పందిస్తూ రోడ్లు విద్యుత్తు ఏర్పాటు చేయడమే పేద ప్రజల కష్టాలలో ఆయన భాగం పంచుకున్నారు. బాదం శ్రీనివాసులు 1966 సంవత్సరంలో స్వర్గీయ బాదం నాగిశెట్టి బాదం పుష్పవతికి చెందిన మొదటి కుమారుడిగా జన్మించారు. విద్యావంతునిగా మచ్చలేని నాయకుడిగా ఆయనకు గ్రామంలో గొప్ప పేరు ఉంది. ఆయన చనిపోయిన నాటి నుంచి నేటి వరకు గ్రామం ఒక్కసారిగా ఉలికి పడింది.

## అల్వాల గ్రామంలో 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమం



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని అల్వాల గ్రామ అంగన్వాడి కేంద్రంలో సోమవారం 'అమ్మ మాట-అంగన్వాడి బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలకంగా నిలుస్తాయని ఆమె వివరించారు.కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి చిన్నారులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాస్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## గెలిచిన ఓడిన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజాసేవలో కోట్ల శిరీష రవి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డు వెంగళరావు కాలనీలో ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి సహకారంతో మూడు బోర్లను వేయించడం జరిగింది వాటికి మోటార్లని బిగించి వినియోగంలోకి తేవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మహిళలు చిన్న, పెద్దలు అందరూ గంగాదేవికి కొబ్బరికాయలు కొట్టి పూజ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా వెంగళరావు కాలనీ వాసుల తరఫున మరియు కోట్ల శిరీష రవి తరపున ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.



## అల్వాల్ గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలోని ఆంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఉదయం చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (బాలల పరిరక్షణ కమిటీ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో 0 నుండి 18 ఏళ్ల వయస్సు కలిగిన బాలల ఆరోగ్య, విద్య మరియు సంక్షేమం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చ జరిగింది.ప్రత్యేకంగా బాలల హక్కులు, రక్షణ, మరియు పాఠశాల వయస్సులో ప్రతి పిల్లవాడికి విద్యావకాశాలు కల్పించాలన్న అంశాలపై అవగాహన కల్పించడమైంది. అలాగే బాలలపై ఏదైనా వేధింపులు, హింస జరిగితే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు రామాదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాస్ మరియు అనేక మంది తల్లులు, బాలికలు, బాలురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఆరోగ్యంగా, భద్రంగా, మరియు విద్యాబోధనలో ముందుండేలా సమాజం అందరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.



# గిరిజనుల నిరాహార దీక్ష

**- తాసిల్దార్, అటవీ శాఖ కార్యాలయం దగ్గర నిరాహార దీక్షలు**



**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 09:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆర్డర్స్ మరియు తెలంగాణ రాష్ట్ర హై కోర్టు వ అదేశాల ప్రకారం రామన్నగూడెం గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్:30,36,39 లలో ఉన్న భూములను స్థానిక ఆదివాసీలకు అప్పగించాలని ఈరోజు అశ్వారావుపేట తహసీల్దార్, మరియు అశ్వారావుపేట అటవీ శాఖ రెంజర్ కార్యాలయల దగ్గర రామన్నగూడెం గ్రామపంచాయతీ ఆదివాసీ ప్రజలు నిరవధిక నిరాహార దీక్షలను ప్రారంభించటం జరిగింది. రామన్నగూడెం గ్రామ రెవిన్యూ ఆదివాసీ భూములను అప్పగించే వరకు ఈ నిరవధిక నిరాహార దీక్ష కొన్నసాగుతుంది.గతంలో పాదయాత్ర చేసినప్పుడు,ధర్నాలు చేసినప్పుడు, నిరాహార దీక్షలు చేసినప్పుడు మీ సమస్య ను పరిష్కారం చేస్తాము అని చెప్పిన అధికారులు ఈరోజు వరకు కూడా భూ సమస్య ను పరిష్కరం చేయను లేదు. ఈ సారి సమస్యను పరిష్కారం చేసే వరకు ఈ నిరవధిక నిరాహార దీక్ష ను కొన్నసాగించటం జరుగుతుంది అని తెలియజేశారు.

రామన్నగూడెం గిరిజనులకు సీపీఐ(ఎం) మద్దతు.
సంఘీభావం తెలిపిన నాయకులు...
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి



వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య,జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి,మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ లుపాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు





**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 09:**
కోరుట్ల మండలం పైడుమడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు లబ్ధిదారుల ఆహ్వానం మేరకు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు అనంతరం గ్రామంలో జరిగిన భూభారతి కార్యక్రమంలో పాల్గొని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి ద్వారా రైతులను ఎలా మోసం చేసింది వివరించి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రజలందరికీ న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శుక్రవారం అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కృష్ణ చైతన్యతో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆశిరెడ్డి రాజేశంనేమురి భూమయ్య దొమ్మటి నరేందర్ గౌడ్ నేమిళ్ల రామ్మోహన్ సత్తిరెడ్డి దొమ్మటి తిరుపతి గౌడ్ దుంపల అశోక్ మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 09:** తడి పొడి హానికరమైన చెత్త సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో 100 ప్రణాళికలో భాగంగా ఈరోజు కోరుట్ల ప్రజలకి మున్సిపల్ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, హెూమ్ కంపోస్టింగ్ మరియు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఐ ఈ సి కార్యాచరణలో భాగంగా ఇంటింటికి పోస్టర్లు అంటించడం జరిగింది. మరియు పలువార్డులలో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ లో పూడిక తీయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ, మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వండి. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుంది. పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని తెలపడం జరిగింది. కావున పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికార చెత్తలు గా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, సి.ఓ.లు, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






# విభజన నిభందనలకు లోబడే మున్సిపల్ కమిషనర్





**ఆశ్వారావుపేటలో నిర్వహించిన మనమున్సిపాలిటీ- మనఅభివృద్ధి - వార్డుల విభజనపై కొనసాగిన చర్చ**

**పొలిటికల్ పవర్ న్యూస్ ఆశ్వారావుపేటమండల రిపోర్టర్ షేక్ మునీర్ బాష జూన్ 09 :**
ఆశ్వారావుపేట మున్సిపాలిటీ పరధిలోని శ్రీ సత్యసాయికళ్యాణమండపంలో మనమున్సిపాలిటీ %-%మనఅభివృద్ధికార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కమిషనర్ సుజాత అధ్యాక్షతన సమీక్ష -సలహాలు-సూచనలు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిధి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి అశ్వారావుపేటలోని అన్నిరాజకీయపార్టీలకు సంబంధించినవారు,మాజీ స ర్ పం చ్ లు , ఉ ప స ర్ పం చ్ లు , వ ా జీ ఎంపీటీసీలు,వ్యాపారస్తులు,పాత్రికేయులు,వివిధవర్గాలకు సంబందించిన వారుపాల్గొన్నరు.ఈ యొక్క వార్డుల విభజనకు సంబధించి,పలువురు వేరే,వేరే అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఒకటవవార్డు నుండి 4వవార్డు వరకు పెద్దగా సమస్యలు,అభ్యంతరాలు ఎవరుకూడా తెలుపలేదు.5వ వార్డు నుండి మిగిలినవి సమస్యాత్మకంగా ఉన్నవని కొందరు వివరించసాగారు.ఎక్కువగా 17,18,20,21గా విభజింపబడిన వార్డులపై ఎక్కువగా అభ్యంతరాలు వారి,వారి రీతులలో కొందరు వివరించగా,మరికొందరువిభజించబడిన వార్డుల్లో ఓటర్లు ఆయా వార్డులలో లేరని భిన్నమైన రీతిలో మొత్తం ఊర్లో అక్కడక్కడ విస్తరించడం వల్ల గుర్తింపు కష్టంగా ఉంటుంది. ఒకవేళ ఎన్నికలు పూర్తయ్యా నాటికి ఎన్నికల్లోగెలుపొందిన పొందిన కౌన్సిలర్లు ప్రజా ప్రయోజనాల కోసం,అయావార్డులు వేరే వేరే ప్రదేశాల్లో, (విభజింపబడిన వార్డులు ఒకచోట ప్రజానీకం ఇతర ఇతర ప్రాంతాలలో) ఉండటంతో సమస్యలు తీర్చడంలో కచ్చితంగావిఫలమవుతారని కొందరు, ఒక వార్డులో అయితే ఒక ప్రాంతానికే చెందిన ప్రజలు నాలుగు కౌన్సిలర్ల వార్డులకు విభజింపబడటం వల్ల అభివృద్ధి ప్రజా ప్రయోజనాలు ఎలా సాధ్యమని మరికొందరు ప్రశ్నల వర్షం కురిపించారు.

**మున్సిపల్ కమిషనర్ సుజత**
మేము తయారు చేసిన వార్డుల విభజన జాబితా పూర్తిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి మా యొక్క నిబంధనలకు లోబడి తయారుచేసినటువంటిది. ఈ యొక్క జాబితా ఫిబ్రవరి నెలలో రూపొందించబడినది మాకు ఉన్న ఆదేశాలకు అనుగుణంగా ఈనెల మూడవ తారీఖున జాబితాను బహిరంగంచేశాము. ఏమైనా ఫిర్యాదులు,సూచనలు ఉన్నా 11 వ తారీకు వరకు లిఖితపూర్వకంగా స్వీకరిస్తాం, అదేవిధంగా వివిధ ప్రాంతాలలో ఉన్న ఓటర్లు ఆయా వార్డులకు అనుగుణంగా మార్చుకొనుటకు కూడా అవకాశం కల్పిస్తాం. 10 మరియు 22 వార్డులో కొన్ని తప్పిదాలు జరిగాయి వాటిని సరిచేస్తాము.

**టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు**
మా నిబంధనలకు లోబడి మేము అశ్వారావుపేట,పేరాయిగూడెం, గుర్రాల చెరువు మొత్తాన్ని కలిపి తయారుచేసాము. ఒక వార్డ్ అక్కడ ఒక వార్డు ఇక్కడ అనే రూపంలో మేము వార్డులను విభజన చేయలేదు మా యొక్క మ్యాప్ ఆధారిత రూపంగా ముసాయిదాన్ని తయారు చేయడం జరిగింది. ఈ యొక్క అభ్యంతరాలను లిఖితపూర్వకంగా అందిస్తే, మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉంటే పరిగణలోకి తీసుకుంటాము.

**జారే ఆదినారాయణ**
**అశ్వా రావుపేట శాసనసభ్యులు**
పేరాయి గూడెం గుర్రాల చెరువు వేరువేరు కాదు మొత్తం అశ్వరావుపేట మున్సిపాలిటీగా తుదిరూపు చేయడం జరిగింది. అభ్యంతరాలను స్వీకరించి, మరల ఇటువంటి సభ ఒకటి ఏర్పాటు చేసి డిజిటల్ విభజన ఏ విధంగా జరిగిందనేది అధికారులు ప్రతి ఒక్కరికి చూపిస్తారు.

## ఉధృతంగా సాగుతున్న బడి బాట కార్యక్రమం

### సర్కారీ బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలి.





**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 09:**
తేది.09.06.2025 సోమవారం రోజున ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల నందు బడి బాట కార్యక్రమం ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన,నాణ్యమైన చదువు బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని,ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య,ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత నోట్ బుక్స్,మధ్యహ్నం భోజనం,వారానికి మూడు కోడి గుడ్లు,రాగి జావ ఇస్తున్నారని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు,మాజీ కౌన్సిలర్ సంగెం లింగన్న, ఉపాధ్యాయులు పూర్ణ చందర్,సురేందర్, ధన లక్ష్మి, సుమలత అంగన్ వాడి టీచర్స్ హిమగిరి,లక్ష్మి,పద్మ, రాజామని,ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ ను సన్మానించిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సభ్యులు

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,10.**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కార్యాలయంలో ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, f చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు



అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు.సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని



ఆశించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ఆర్గనైజర్ రాజన్న, జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ,అబ్రద్, ఆదిలాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు భూమన్న, ధీరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన పెండింగ్ బిల్లు సర్పంచులకు ఇవ్వాలి: ఎం ఆర్ ఓ వినత పత్రం.




**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో )**
–జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల్ సర్పంచులు రెండు సంవత్సరం నుండి ఆగిపోయిన పెండింగ్ బిల్లను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ఇంతవరకు ఆగిపోయిన పనులను పెండింగ్ బిల్లు అమౌంట్ ఇవ్వడం లేదు రాష్ట్ర ముఖ్యమంత్రులు మా పైన దయచేసి పెండింగ్ బిల్లు ఆర్ అండ్ బి కి సంబంధించిన గ్రామపంచాయతీ సంబంధించిన పెండింగ్ బిల్లు ఇవ్వాలని మంత్రులకు కోరుకుంటున్నాము మా సర్పంచ్ బాధలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మంత్రులు బిల్లు మంజూరు చేసి ఇవ్వాలని 23 ఊరుల సర్పంచులు త్వరలో రాబోయే సర్పంచ్ ఎలక్షన్లు వస్తున్నాయి కావున మాకు పెండింగ్ బిల్లు ఇవ్వాలని విన్నపం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల్ సర్పంచ్లు ఆధ్వర్యంలో ఎం ఆర్ ఓ కు వినత పత్రం అందజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,10:**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం బజారు వాడికి చెందిన సంగీత తనకు ఆశ కార్యకర్తగా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్ కు చెందిన లక్కారపు కళావతి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు ఆసిఫాబాద్ మండలం కౌటగూడ గ్రామానికి చెందిన ఎడం లక్ష్మణ్ గత సంవత్సరం అగ్ని ప్రమాదంలో తన ఇల్లు ధ్వంసం అయినందున ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు దహెగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన పూజారి బాయక్క తాను సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు బెజ్జూరు మండలం బారెగూడ గ్రామానికి చెందిన భీమ్ రావు తన తాత పేరిట గల భూమిని ఇతరులు అక్రమంగా పట్టా మార్చుకుంటున్నారని ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన జోస్నభి తాను ఒంటరి మహిళ అని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన పోలె లింగయ్య తన పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన





సోనులే సంతోష్ బాబు తమ గ్రామంలో డి టి సి పి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను ఇండ్ల స్థలాలుగా విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు ఆసిఫాబాద్ పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన బండారి సత్యనారాయణ తమ తండ్రి పేరు మున్సిపల్ రికార్డులలో తప్పుగా నమోదయిందని సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు

## "కాంగ్రెస్ పార్టీలో గ్రూపిజం కు ఎప్పుడూ తావు లేదు

### - పనిచేసే గ్రూపు, పని చేయని గ్రూపే ఉన్నాయ్!"



**(పొలిటికల్ పవర్ కడప జిల్లా బ్యూరో ప్రతాపరెడ్డి):**
ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి గారి జూన్ 12 కడప పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి పిలుపునిచ్చారు.జిల్లా ప్రజల మనోభావాలు, సమస్యలు తెలుసుకోవడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని చెప్పారు."పార్టీలో గ్రూపిజం కు తావులేదు.పనిచేసేవారికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుంది," అని విజయ జ్యోతి స్పష్టం చేశారు.జూన్ 12న మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కడప IMA హాల్ లో పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.నియోజకవర్గ కోఆర్డినేటర్లు, పిసిసి నాయకులు, యువజన నేతలు సహా అనేక మంది సమావేశానికి హాజరయ్యారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన రాచాల



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరిని సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ తదితరులు. పాల్గొన్నారు.

## రామాన్ పాడ్ గ్రామంలో బడి-బాట కార్యక్రమం

**పొలిటికల్ పవర్ న్యూస్ దేవరకద్ర మక్తల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధి బి రవీంద్ర :**




గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ.రేవంత్ రెడ్డి అలాగే గౌరవ శాసనసభ్యులు శ్రీ.దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు.గ్రామంలో బడిబాట కార్యక్రమం గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఈర్లదిన్నె రవికుమార్ యాదవ్ గారు గ్రామపంచాయతీలో గ్రామసభ ద్వారా నిర్వహించడం జరిగింది.అనంతరం గ్రామంలో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అంజాద్ అలీ గారు,గ్రామ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పెద్దలు, మహిళలు,గ్రామ యువకులు గ్రామపంచాయతీ వర్కర్స్ ఇటీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగింది.

## హత్య కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు.





**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో ):**
జగిత్యాల జిల్లా లో మల్యాల మండలం కొండగట్టులో ఉప్పు రమణారెడ్డి అనే వ్యక్తిని హత్య చేసి పూడ్చిపెట్టిన 8 మంది నిందితులను అరెస్టు చేశారు పోలీసులు మల్యాల పోలీస్ స్టేషన్లో డిఎస్పి రఘుచందర్ నిందితుల పూర్తి వివరాలు వెల్లడించారు ఈ నెల 2 న మృతుడు ఓ హల్దీ ఫంక్షన్ కి వెళ్లి గొడవ చేయడంతో తన స్నేహితులను కొట్టడంతో 8 మంది కలిసి రమణారెడ్డిని హత్య చేసి గుట్ట పైకి వెళ్లే మెట్ల దారి కి కాస్త దూరంలో ప్రాణాలతోనే పూడ్చిపెట్టినట్లు మృతుడు రమణారెడ్డి పై ఇదివరకే గతంలో ఫోక్సో కేస్ తో పాటుగా మరో 24 కేసులు

# ఇందాని (మోఖసిగూడ) లో నల్ల జెండాను ఎగురవేసి నిరసన తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు కొట్నాక విజయ్ కుమార్

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,10:**






కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందాని గ్రామపంచాయతీలోని మోఖసిగూడ గ్రామంలో టైగర్ జోన్ రద్దు చేయాలని నిరసన కార్యక్రమంలో భాగంగా నల్ల జెండాను ఎదురేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైగర్ కారిడార్ పేరిట జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలని లేకుంటే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారుల వలన ఆదివాసులు చాలా ఇబ్బంది పడుతున్నారని అనుమతులు నెపంతో రోడ్లు బ్రిడ్జిలు లేక చాలా అవస్థలు పడుతున్నారని ఫారెస్ట్ అనుమతులు అనుకుంటూ ఏజెన్సీ ప్రాంత ప్రజలను ఇబ్బంది పట్టే ఈ జీవోలను వెంటనే రద్దు చేయకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు స్వతంత్రం రాకముందు భారతదేశాన్ని గోండు రాజులే పరిపాలించిన చరిత్ర ఇప్పుడు కూడా ఉందని అడవిని కాపాడింది ఆదివాసులే అని నీ భారత దేశంలో మూల వాసులు అని చరిత్రనే చెబుతుందని అన్నారు ఈ జీవో 49 తీసుకొని రాకముందు 349 గ్రామాల దగ్గర వెళ్లి అందరి సమతి అడిగినమని ఉందని చెబుతున్న అటవీశాఖ అధికారులు అది బూటకపు అబద్ధపు పత్రమని ఆదివాసి గ్రామాలను తరలించే కుట్రలు చేస్తున్నారని కాబట్టి వెంటనే టైగర్ కారిడార్ పేరిట 49 జీవోను రద్దు చేయకుంటే రాష్ట్రమంతటా తీవ్ర నిరసనకు దిగుతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు

# చరిత్రలో నిలవనున్న ఆదినారాయణుడి ఆనవాళ్లు

- అశ్వారావుపేట అభివృద్ధిలో జారే మార్క్
- 15 కోట్లు మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు విడుదల
- ప్రతి రూపాయి కూడా వృధా కాకుండా కార్యచరణ
- సకాలంలో అన్ని జరిగితే పరిపాలన జారేకి ముందు జారే తరువాత అనే విధంగా కార్యచరణ
- అద్భుత ప్రణాళికతో అశ్వరావుపేట అభివృద్ధి
- మన మున్సిపాలిటీ కార్యక్రమంలో బహిర్గతమైన కార్యాచరణ
- జెండాలు వేరైనా ఒకే ఎజెండాతో అభివృద్ధిలో ముందుకు పోదాం



**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 09:**



అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మన మున్సిపాలిటీమన అభివృద్ధి కార్యక్రమంలో ఆయన యొక్క స్పీచ్ సకలజనుల (పార్టీలకుఅతీతంగా)మంత్రముగ్ధుల్ని చేసింది. అశ్వరావుపేట పట్టణ అభివృద్ధి ప్రణాళికలో ఆయనకు ఉన్న చిత్తశుద్ధి ప్రశంసనీయంగా, అభివృద్ధి పట్ల ఆయనకున్న ప్రణాళిక రూపురేఖలు అశ్వరావుపేట పట్టణం నగరాలతో ధీటుగా రూపుదాల్చుకోనుంది. ముగ్ధుల్ని చేసింది అశ్వరావుపేట పట్టణ అభివృద్ధి ప్రణాళికలో ఆయనకు ఉన్నచిత్త శుద్ధి ప్రశా%శీ%సనీయంగా అభివృద్ధి పట్ల ఆయనకున్న ప్రణాళిక రూపురేఖలు అశ్వరావుపేట పట్టణ నగరాలతో దీటుగా రూపుదల్చుకోనుంది. ఇప్పటికే మంజూరైన( ఇంటిగ్రేడ్ స్కూల్ ,మినీ స్టేడియ%శీ% )లు కాకుండా వివిధ కార్యాచరణ రూపం దాల్చునున్న అభివృద్ధి ప్రణాళికలు జారే మాటల్లో..

**15 కోట్ల నిధులు మంజూరు**

నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి 15 కోట్లు ప్రస్తుతం అభివృద్ధి పనులకు మంజూరైనట్లు, వాటిని వివిధ కార్యక్రమాలకు ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా, ప్రజల ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలు, స్వీకరిస్తూ వినియోగించనున్నారు

**నూతన మున్సిపాలిటీ భవనం**

అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీ భవనమును, స్థానిక పాత %వీణశీ% ఆఫీస్ నందు అత్యంత ఆధునికంగా నిర్మిస్తున్నట్లు తెలియజేశారు.

**నూతన పోలీస్ స్టేషన్**

ఎన్నో దశాబ్దాలుగా సెంటర్లో ఉన్న పోలీస్ స్టేషన్ను, నూతన హంగులతో మార్చుటకు సమయం ఆసన్నమైనదని ,ఇక్కడి నుండి మార్చి నూతన భవనం ఏర్పాటు తథ్యం అన్నారు.

**ఫారెస్ట్ ఎకో పార్క్**

అశ్వారావుపేట లో ఫారెస్ట్ ఎకో పార్క్ నిర్మిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే అభివృద్ధి కార్యకలాపాలకు కావాల్సిన స్థలాన్ని సేకరించినట్లు చెప్పారు.

**మినీ ట్యాంక్ బండ్**

అశ్వారావుపేట దొంటికుంట చెరువు దగ్గర ఉన్న పార్కును మినీ ట్యాంక్బండ్ మార్చనున్నారు.

**నూతన మార్కెట్ సమూహం**

తన అభివృద్ధి కార్యాచరణలో కూరగాయలు, పండ్లు, మాంసాహార వస్తువులు విక్రయించడానికి, అన్ని ఒకేచోట లభించే విధంగా ఒక నూతన మార్కెట్ ఏర్పాటు.

**మంచినీటి వసతి**

మిషన్ భగీరథ ద్వారా వచ్చు నీటి విషయంలో ఏదన్నా ఇబ్బందులు ఏర్పడినప్పుడు స్థానిక వనరుల ద్వారా వచ్చే నీటిని కూడా ఆ మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటితో పాటుగా వీటిని నాళాలను కూడా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుంది.

**వాకర్స్ జోన్**

రోడ్డుకు ఇరువైపులా నిర్మించబడిన డ్రైనేజ్ లు ఎంత మేరా డ్రైనేజ్ ఉంటే అంతవరకు పాదాచారులకు నడిచే విధంగా వాటిని ఏర్పాటు చేస్తున్నట్లు మరియు బహిరంగ వ్యాయామశాలను నిర్మించబోవునట్లు తెలిపారు. ఈమేరకు చర్చాలలోభాగంగా కొందరు డిజిటల్ లైబ్రరీ మంజూరుచేయించవల్సిందిగా అభ్యర్థించగా సానుకూలంగా జారే స్పందించారు.


**అనుకున్నవన్ని జరిగితే**

అభివృద్ధి అనుకున్నవన్నీ సకాలంలో పూర్తి అయితే ఆశ్వారావుపేట పట్టణం జారే ఆదినారాయణ కు ముందు జారే పరిపాలనకు తరువాత అనే మార్క్ తప్పనిసరి

# సుదర్శన్ నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా డి. అంజయ్య ప్రధాన కార్యదర్శిగా టి. హనుమంత రావు**

**మేడిపల్లి: 09 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ 9000874242:**





ప్రజల మధ్య ఐక్యమత్యానికి కాలనీలు ఎంతో ఉపయోగపడుతాయి.కుటుంబాల మధ్య స్నేహం,మానవత బంధాలు పెంపొందించడంలో కాలనీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.కాలనీలు ఆహ్లాదకరంగా ఉండాలన్నా,అభివృద్ధి చెందాలన్నా, సమస్యలు సత్వారమే పరిష్కారం కావాలన్నా కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్స్ ఆనాటి నుండి ఈనాటి వరకు ఎంతో అవసరం.ఇందులో భాగంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ సుదర్శన్ నగర్ కాలనీ కమిటీ ఎన్నికలు సుదర్శన్ చక్ర వెల్ఫేర్ అసోసియేషన్ (రీ.నెంబర్ 221/2020) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బండి వీరన్న, పి.విజయ్ లు కాలనీ కమిటీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. సుదర్శన్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా డి.అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా టి. హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా ఎం.రతీ నాయక్, కోశాధికారిగా ఎం. రాజేష్ యాదవ్,సంయుక్త కార్యదర్శిగా ఎస్.జగదీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే.శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా మంగ్యా నాయక్, శ్రీమతి కవిత, విక్రమ్ మొదలైన వారు ఎన్నుకోబడినారు. నూతన కమిటీ సభ్యులకు కాలనీవాసులు శుభాకాంక్షలు తెలపడంతోపాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని,కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కారిస్తామని పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరదిలోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా సుదర్శన్ నగర్ కాలనీ నీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, మాకు కల్పించిన రెండు సంవత్సరాల సమయం సరిపోతుందని అన్నారు.కాలనీకి సంబంధించిన సమస్యలను మౌలిక వసతులను మెరుగుపరచడానికి సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసి అభివృద్ధికి కృషి చేయడానికి తోడ్పాటు అందిస్తామని ముక్త కంఠంతో నూతన కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.ఇందుకు కాలనీలోని ప్రతి ఒక్కరూ కమిటీకి సహకరించాలని కోరారు.తమ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులందరికీ ఈ సందర్భంగా నూతనకాలనీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్, సంతోష్ కుమార్ సతీష్ కుమార్ విక్రమ్ చంద్రశేఖర్, ప్రవీణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

**- వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈరోజు జిల్లా కలెక్టర్ పిడి ఎస్ యు డి వై ఎఫ్ ఎల్ ఏ ఎల్ వై ఎఫ్ విద్యార్థి యువజన సంఘాలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది**

**పొలిటికల్ పవర్ న్యూస్ దేవరకద్ర మక్తల్ నియోజకవర్గం ప్రజా ప్రతినిధి బి రవీంద్ర :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో ఫీజు దోపిడి చేస్తూ పాఠశాలలో బుక్స్ బెల్టు షూ విక్రయిస్తూ లాభార్జమైన ధ్యేయంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలో అలాగే విద్య హక్కు చట్టం 25% ఉచిత విద్యను జిల్లాలో ఎక్కడా కూడా అమలు చేయక చేయడం లేదు కావున ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక సమయానికి బుక్స్ దుస్తులు ఇవ్వకపోవడంతో టీచర్ల కొరత అనేక ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వ పాఠశాలను సక్రమంగా నడపాలని సమయపాలన పాటించని టీచర్లపై చర్యలు తీసుకోవాలని పాఠశాల అభివృద్ధి కోసం మరమత్తులుకు మంజూరు చేసిన నిధులపై అవకతవకలను చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది కార్యక్రమంలో పిడిఎస్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డివైఎఫ్ఐ డివై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర జిల్లా కార్యదర్శి ఐ వై ఎఫ్ ఏ ఎల్ వైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ తదితరులు పాల్గొన్నారు ...

# ముత్యాలంపాడు లో పలు దేవాలయాల ప్రతిష్ట మహోత్సవ వేడుకలు





**పొలిటికల్ పవర్:** దాచేపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో వైభవంగా జరిగిన దేవాలయాల ప్రతిష్ట మహోత్సవంలో గురజాల మాజీ శాసనసభ్యులుకాసు మహేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.గ్రామస్తులంతా సమిష్టిగా ప్రసన్నాంజనేయ స్వామి, గంగమ్మ గుడి, శివాలయం,మహాగణపతి, మడేల స్వామి దేవాలయాల తో పాటు బొడ్రాయిని ప్రతిష్ట చేసుకున్నారు.గ్రామాల్లో ప్రజలు ఉమ్మడిగా కలిసి కృషి చేస్తే ఎంతటి అభివృద్ధి కార్యక్రమాన్నైనా సాధించుకోవచ్చు. అని తెలియజేశారు తదుపరి దేవాలయాల్లో కాసు ప్రత్యేక పూజలు జరిపించారుఅనంతరం దేవాలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఊరంతాదేవాలయాల్లో భక్తులతో మహిళలతో పోటెత్తి న జనసంద్రంలా ఉందిగ్రామంలోని పెద్దలు ఇంటికి వచ్చిన ఆడపడుచులకు చీర జాకెట్ ఇచ్చి సంతోషపరిచారుఅనంతరంఈ కార్యక్రమంలో మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి కృష్ణకుమారి జడ్పిటిసివైద్య విభాగం రాష్ట్ర అధికారి ప్రతి నిధి డా అశోక్ కుమార్ వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటేశ్వర్లు కెవి ఎనుముల మురళీధర్ రెడ్డికొప్పుల సాంబయ్య కందుల జాను మందపాటిరమేష్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డికోట కృష్ణ సుభాని తిరుపతిరెడ్డి జానీ భాష గోపిరెడ్డి బ్రదర్స్ కోటిరెడ్డి నాగిరెడ్డి కట్టా తిరుపతి రెడ్డి హనిమిరెడ్డి జాకీర్ మంగయ్యమరియు గ్రామస్తులునాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో )**



జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ నుండి ర్యాలీగా బయల్దేరి మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ వార్డుల పునర్విభజన పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి.

# మాభూమి మాకు ఇవ్వండి

**రామన్నగూడెం ఆదివాసి రైతులు నిరసన**



**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 09**

అశ్వరావుపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ భూములు వివాదమై ఫారెస్ట్ వారికి తమకు మధ్య జరుగుతుంది. ఈ విషయంలో తమ భూమి తనకు చెందినదని తమకు హైకోర్టు ఆర్డర్లు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు కూడాఉన్నాయని తమ భూమి తమకు ఇప్పించవలసిందిగా సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా రాత్రి రైతులు కుటుంబ సమేతంగా తాహసిల్దార్ ఆఫీస్ ముందు నిద్రించారు. ఈ కార్యక్రమాలు తమకు న్యాయం జరిగే వరకూ కొనసాగుతాయని రైతులు హెచ్చరించారు